జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 15 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 290 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

## జీఎంఆర్ ఏరో టెక్నిక్, బోయింగ్ డిఫెన్స్ ఇండియా మధ్య పీ-8ఐ ఫేజ్ 56 హెవీ మెయింటెనెన్స్ కోసం చారిత్రాత్మక ఒప్పందం





**రాజేంద్రనగర్,మే 14 (ప్రజా జ్యోతి)**
భారతదేశంలోని ప్రముఖ విమాన నిర్వహణ, మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్హాల్ సేవల సంస్థ అయిన జీఎంఆర్ ఏరో టెక్నిక్, బోయింగ్ డిఫెన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తో కలిసి పీ-8ఐ సముద్ర పర్యవేక్షణ విమానాల కోసం ఫేజ్ 56 హెవీ మెయింటెనెన్స్ చెక్స్ నిర్వహించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం, శంషాబాద్ విమానాశ్రయం లోని జీఎంఆర్ ఏరోస్పేస్ పార్క్ ఎస్ఈజెడ్లో ఉన్న అత్యాధునిక ఎంఆర్ సౌకర్యంలో బోయింగ్ పీ-8ఐ విమానాలకు ఫేజ్ 56 హెవీ మెయింటెనెన్స్ చెక్స్ నిర్వహించనున్నారు. ఈ నిర్వహణలో నిర్మాణాత్మక అప్గ్రేడ్లు, సమగ్ర తనిఖీలు, పెయింటింగ్ మరియు సిస్టమ్ అప్గ్రేడ్లు ఉంటాయి.. ఇవన్నీ బోయింగ్ మరియు రక్షణ విమానయాన నిర్వహణ ప్రమాణాలకు పూర్తిగా అనుగుణంగా చేపట్టబడతాయి. ఈ భాగస్వామ్యంపై జీఎంఆర్ ఏరో - మిగతా8లో

## ఏదేమైనా ఫార్మా పనుల్ని అడ్డుకుంటాం

- ఫార్మాసిటీ పోరాట వ్యతిరేక కమిటీ నాయకులు
- ఫార్మా భూముల్లో పనుల్ని పరిశీలించిన అధికారులు
- ఆర్డిఓ, ఇతర అధికారులతో వాగ్వాదానికి దిగిన రైతులు
- కోర్టు ఆర్డర్ ఉన్నా పనులు ఎలా చేపడుతారు
- భూముల్లో బలవంతంగా పనులు చేస్తే చూస్తూ ఊరుకోం
- భూ సేకరణలో రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



## మిక్సింగ్ లిక్కర్ ముఠా అరెస్ట్

**రూ. 3 లక్షల విలువ చేసే మిక్సింగ్ మద్యం సీజ్.**
**మిక్సింగ్ చేసే మద్యం సీసాలను క్యాపులను కూడా స్వాధీనం.**
**ముగ్గురు పై కేసు నమోదు ఇద్దరి**

**శేరిలింగంపల్లి,మే 14 (ప్రజాజ్యోతి):**
బడా బాబుల లిక్కర్ పార్టీల్లోని ఖరీదైన మద్యం సీసాలను సేకరించడం. సేకరించిన ఖరీదైన మద్యం సీసాలో ఐకాన్ లాంటి చీపులిక్కర్ ను, కొద్దిపాటిగా నీరును కలిపి ఖరీద్దైన మద్యం బాటిల్లను తయారుచేసి సాఫ్ట్వేర్ ఉద్యోగులకు అమ్మకాలు జరిపే ముఠా గుట్టు ను రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ సీఐ సుభాష్ చంద్రర్,ఎస్సై అఖిల్, సిబ్బంది కలిసి రట్టు చేశారు.లిక్కర్ ఈవెంట్ లో పనిచేసే ఒరిస్సాకు చెందిన లాలు ప్రసాద్ బిస్వాల్, రాజేశ్వర్ మెహర్ పనిచేస్తూ ఉంటారు.
వీరికి కరీంనగర్ కు చెందిన శరత్ చంద్ర అనే సాఫ్ట్వేర్ ఉద్యోగి అత్తాపూర్ లో నివాస ముంటాడు.లిక్కర్ ఈవెంట్ లో పనిచేసే ఒరిస్సా కు చెందిన ఇద్దరిని పరిచయం చేసుకొని వారిని పెట్టుబడి పెట్టి ఖరీదైన లిక్కర్ బాటిళ్ల. సేకరించడం, అనంతరం బాటిల్లలో మిక్సింగ్ మద్యం కల్పి తయారు చేసినటువంటి మద్యం బాటిల్లను సాఫ్ట్వేర్ ఉద్యోగులకు తక్కువ ధరలకు అమ్మకాలు జరుపుతూ వచ్చిన లాభాల్లో ముగ్గురు కలిసి పంచు కుంటున్నారు. మిక్సింగ్ మద్యాన్ని కొండాపూర్ ప్రాంతంలోని గుట్టల బేగంపేటలో ఒక గదిని అద్దెకు తీసుకొని సేకరించిన ఖరీదైన మద్యం బాటిళ్లలో చీపు లిక్కర్ మిక్సింగ్ చేసి తక్కువ ధరలకు అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసు కుంటున్నారు. రూ. 25100 ధర కలిగిన రాయల్ సెల్యూట్ ని వివిధ రకాల చీప్ లిక్కర్ ను మిక్సింగ్ మద్యాన్ని కలిపి రూ. 8000లకు, రూ. 9090 ఖరీదైన శివాజీ రీగలను రూ.4000 వేలకు,రూ.7190 ఖరీదైన గ్లాండ్ విచ్ బాటిల్ని మూడు వేలకు అమ్మకాలు జరుపుతున్నట్లు ఎన్ఫోర్స్మెంట్ విచారణలో వెల్లడైంది.ఇలా తయారు చేసిన మిక్సింగ్ మద్యాన్ని సాఫ్ట్వేర్ ఉద్యోగి శరత్



చంద్ర సహాయంతో సాఫ్ట్వేర్ ఉద్యోగులకు అమ్మకాలు జరుపుతున్నారు.ఈ కేసులో లాలూ ప్రసాద్ బిశ్వాల్, రాజేశ్వర్ మెహర్, శరత్ చంద్ర లపై కేసు నమోదు చేశారు.ఈ ముగ్గురిలో లాలూ ప్రసాద్ బిస్వాల్ ను,సాఫ్ట్వేర్ ఉద్యోగి శరత్ చంద్రను అరెస్ట్ చేసి కొండాపూర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్ ఖవం జీవన్ కిరణ్ తెలిపారు.
పట్టుకున్న మిక్సింగ్ మద్యం విలువ రూపాయలు మూడు లక్షల మీద ఉంటుందని ఆయన తెలిపారు.ఈమధ్య ముఠా గుట్టు రట్టు చేసిన వారిలో రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ సీఐ సుభాష్ చంద్ర ఎస్సై అఖిల్ సిబ్బంది రాజేష్ శంకర్ అనసూయ శ్యాములు ఉన్నట్లు తెలిపారు.
ఖరీదైన మద్యం తక్కువ ధరలకు వస్తుందని అమ్మకాలు జరిపే వారిని నమ్మవద్దని.. వారి వద్ద కొనుగోలు చేయవద్దని.. ఇలాంటి మద్యం అమ్మకాలను ఎవరూ ప్రోత్సహించద్దని ఎక్సైజ్ శాఖ విద్య చేస్తుందని రంగారెడ్డి అసిస్టెంట్ కమిషనర్ ఆర్ కిషన్ తెలిపారు.

## చంపాపేట్‌లో ఏవీఎస్ కిడ్స్ ప్లే జోన్ ఘనంగా ప్రారంభోత్సవం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు : రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య

**ఎల్బీనగర్ ( ప్రజా జ్యోతి) ప్రతినిధి:**
చంపాపేట్‌లో ఏవిఎస్ కిడ్స్ ప్లే జోన్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత చక్కటి అవకాశాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని చక్కటి వాతావరణం లో నెలకొల్పినందుకు యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ ప్లే జోన్‌ను స్థానిక ప్రముఖులు ప్రారంభించారు. పిల్లల వినోదంతో పాటు మానసిక వికాసానికి ఉపయోగపడే ఆటపరికరాలు, సురక్షిత వాతావరణం కల్పించినట్లు నిర్వాహకులు వెంకటేష్ అభిలాష్ గౌడ్ సాయినాథ్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు, యువకులు పాల్గొని నిర్వాహకులను అభినందించారు.





## "ఘనంగా తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పదవీ బాధ్యతల స్వీకరణ మహోత్సవం

### బ్రాహ్మణ సంక్షేమ సంఘానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది : మంత్రి శ్రీధర్ బాబు

### ప్రతి గ్రామంలో దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం : మంత్రి కొండా సురేఖ

ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:
నాగోల్‌లోని వసంత విహార్ ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నూతన పదవీ బాధ్యతల స్వీకరణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌గా బసవరాజు శ్రీనివాస్, వైస్ చైర్మన్‌గా పొన్నాడ సుబ్రహ్మణ్య ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటీ శాఖ మంత్రి దుద్దెళ్ళ శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరై వారి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమ సంఘం సామాజిక, ఆర్థిక, విద్యా మరియు సాంస్కృతిక అభివృద్ధి కోసం పనిచేసే సేవా సంస్థగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.
సమాజంలో వెనుకబడిన బ్రాహ్మణ కుటుంబాలకు సహాయం చేయడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, విద్యార్థులకు విద్యా ప్రోత్సాహం అందించడం వంటి లక్ష్యాలతో సంఘం కార్యకలాపాలు కొనసాగించాలని సూచించారు.
అలాగే పేద బ్రాహ్మణ కుటుంబాలకు ఆర్థిక సహాయం, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మరియు కోచింగ్ సదుపాయాలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ మరియు స్వయం ఉపాధి మార్గదర్శనం, వేద పాఠశాలలు మరియు సంస్కృత విద్యకు ప్రోత్సాహం, ఆరోగ్య శిబిరాలు మరియు సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ, బ్రాహ్మణ ఐక్యత మరియు సాంప్రదాయ పరిరక్షణ వంటి అంశాలపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.
దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. బ్రాహ్మణుల అభ్యున్నతికి సంఘం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.
అనంతరం బ్రాహ్మణ సంక్షేమ సంఘం చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలిపారు.
బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేణుగోపాలరావు, రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ మల్రెడ్డి రంగారెడ్డి, మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చారి, టీపీసీసీ అధికార ప్రతినిధి ఉప్పల శ్రీనివాస్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఏవో



**కొడంగల్ మే 14 ప్రజా జ్యోతి న్యూస్ :** కొడంగల్ మండలంలోని చిట్లపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి ఎన్. శ్రీలత గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వరి కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం నాణ్యత ప్రమాణాలు మరియు కొనుగోలు కేంద్రంలో చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. రైతులు తమ వరి పంటని పరిశుభ్రంగా, తేమ శాతం నిర్దేశిత ప్రమాణాల మేరకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు. రైతుల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మోత్కూర్ గ్రామ పెద్దలు



**దోమ మే 14 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామ వాస్తవ్యులైన గూద చిన్నయ్య (మాజీ వార్డ్ మెంబర్) కూతురి వివాహ మహోత్సవ కార్యక్రమం పూడూర్ మండలం పెద్ద ఉమ్మెంతల్ గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ కొత్తపేట ఆనంద్ ఆధ్వర్యంలో కొత్తపేట రామకృష్ణ ధనేశ్వర్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మరియు రిటైర్డ్ డి.ఈ గోల బాలయ్య , మాజీ సర్పంచ్ ఎర్ర సారంగి, వార్డు మెంబర్ సంపెల్లి చెన్నయ్య,మాజీ వార్డ్ మెంబర్ దండు వెంకటయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గట్టు శంకర్ మరియు రాజు,శంకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మోత్కూర్ ప్రైమరీ స్కూల్ లో బడిబాట కార్యక్రమ సమావేశం





**దోమ మే 14 ( ప్రజా జ్యోతి ) :** 2026- 27 విద్యా సంవత్సరానికి గాను ప్రాథమిక పాఠశాల మోత్కూర్ నందు ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన ర్యాలీ మరియు పిటిఎం పేరెంట్స్ టీచర్ మీటింగ్ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆనంద్,పాఠశాల చైర్మన్ రేణుకమ్మ వెంకటయ్య , ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నయ్య ,గ్రామపంచాయతీ సభ్యులు,గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె పాండు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న డాక్టర్ టి.రితిక్ రెడ్డి





**దోమ మే 14 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో యువ నాయకులు,పీసీసీ మెంబర్ డాక్టర్ టి.రితిక్ రెడ్డి ప్రజా ప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహ యజమానులను అభినందించిన డాక్టర్ రితిక్ రెడ్డి ,ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలకు సొంత ఇంటి కల సాకారం అవుతుండడం ఆనందదాయకమని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు డాక్టర్ టి.రితిక్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు.

## బషీరాబాద్ మండల కేంద్రంలో భారీ వర్షం

ఒకేసారి ఈదురుగాలతో కురిసిన వర్షం



**బషీరాబాద్ మే 14 ప్రజా జ్యోతి:** బషీరాబాద్ మండల కేంద్రంలో గురువారము ఉన్నట్టుండి వాతావరణం లో మార్పులు చోటుచేసుకుని ఒకేసారిగా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. మండలంలో వివిధ గ్రామాలలో కోతకు వచ్చిన వరి పంటను ఆరబెట్టుకున్న రైతులు ఈ అకస్మాత్తు వర్షంతో ఆందోళనకుగురయ్యారు. వర్షం కారణంగా ఆరబెట్టిన ధాన్యం తడిసిపోతుందేమని రైతులు తీవ్రంగా కలరపడుతున్నారు. మండల కేంద్రంలో వర్షం పడకముందు తీవ్ర ఎండలు ఉండగా, వర్షం పడిన వెంటనే చల్లబడడంతో స్థానిక ప్రజలు సంతోష వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆరబెట్టుకున్న వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని రైతులు కోరుతున్నారు



# పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తాం





- పదవ తరగతి విద్యార్థులకు ప్రశంస పత్రాలు
- ప్రొపెసర్ జయశంకర్ బడిబాట సక్సెస్
- విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి
- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

తాండూరు మే 14 ప్రజా జ్యోతి :- తాండూరు పట్టణంలోని నంబర్ వన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థ ను పటిష్టపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్య వారోత్సవాలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టిందన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరంలో కనీస సౌకర్యాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపిస్తే తగిన ఏర్పాట్లకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. 2025-2026 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, ప్రత్యేక శీల్డులను అందజేసి అభినందించారు. అదేవిధంగా ఉన్నత చదువులు చదివేందుకు తగిన నిర్ణయాలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి,



తాండూరు తహసిల్దార్ తారసింగ్ , ప్రభుత్వ నెంబర్ వన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివకుమార్, ప్రజా ప్రతినిధులు స్థానిక ఉపాధ్యాయ బృందం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బండరావిరాల ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా 'బడి బాట' కార్యక్రమం

**అబ్దుల్లాపూర్ మెట్టు మే 14 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని బండరావిరాల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రాథమిక మరియు మండల పరిషత్ పాఠశాలల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు కలిసి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ఈ సందర్భంగా వారు తల్లిదండ్రులను కోరారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశం లో గ్రామ సర్పంచ్ శ్రీ కందికంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ సర్కారు బడుల్లో రాష్ట్ర ప్రభుత్వం 21 రకాల వస్తువుల తో స్కూల్ కిట్ అందులో ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్ ,స్కూల్ యూనిఫార్మ్ ,షూస్ ,సాక్సులు,బెల్ట్ ,టై ....మొదలగునవి ఈ సంవత్సరం నుండి అందిస్తున్నది తెలియజేసారు. అలాగే పౌష్టికాహారం తో ఉదయం టిఫిన్ ,మధ్యాహ్నం లంచ్ అందిస్తోందని, నిపుణులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్య అందుతుందని వివరించారు.



ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగానే 'విద్య'ను ప్రధాన అజెండాగా తీసుకున్నామని, పదవి చేపట్టిన నాటి నుండి పాఠశాల కు ప్రశాంత వంతమైన వాతావరణం కల్పించడం కోసం మౌలిక సదుపాయాల్లో అనేక మార్పులు చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించడం వల్ల గ్రామ ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు జరగకుండా ఉంటుందని, పిల్లలకు బస్సు ప్రయాణం తగ్గుతుంది,చాలా టైం సేవ్ అవుతుంది. అలాగే విద్యార్థులు మానసికంగా స్థిరంగా ఉంటారని అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు.పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు ప్రధానోపాధ్యులు ,ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆయన అభినందించారు.

పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించే దిశగా శ్రీ గుండోజు రంగదాసు ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉత్తమ మార్కులు సాధించిన కందికంటి ద్రాక్షవల్లి (531 మార్కులు), కళ్ళెం అనుష్క గౌడ్ (515 మార్కులు) ట్రస్టు తరపున రూ. 5 వేల రూపాయల నగదు బహుమతిని సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెడ్ మాస్టర్ సింగు నర్సయ్య, ఎంపీహెచ్ఎస్ హెడ్ మాస్టర్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ దూస శంకర్ ముదిరాజ్, పంచాయతీ సెక్రటరీ ఈర్లపల్లి శ్రీనివాస్,ఉపాధ్యాయులు రవీందర్,అంగన్ వాడి టీచర్ కన్నె మహేశ్వరి ,స్కూల్ చైర్మన్ బంగారి నందిని, వార్డు సభ్యులు కన్నె భరత్ యాదవ్, ఏర్పుల హరిక్రిష్ణ, ప్రైమరీ స్కూల్ చైర్మన్ బంగారి నందిని, నాయకులు గుండ్ల సతీష్ యాదవ్, గుండోజు రంగదాసు ఎడ్యుకేషనల్ ట్రస్టు ఉపాధ్యక్షులు ఒంగూరి రమేష్, కోశాధికారి మధు కందికంటి, సహాయ కార్యదర్శి ఎమ్ముల శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామంలో ఘనంగా బడిబాట కార్యక్రమం

**తలకొండపల్లి,మే14 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బడిబాట కార్యక్రమం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ హాజరై బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో కలిసి గ్రామంలో బడిబాట కార్యక్రమ నినాదాలు చేస్తూ పర్యటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.....బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని విద్యతోనే ఆర్థిక పరిపుష్టి సాధించవచ్చని వారు కొనియాడారు. విద్య ద్వారా పేదరిక నిర్మూలనతో పాటు ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని విద్యతో సమాజంలో కీర్తి ప్రతిష్టలు పొందవచ్చని వారు తెలిపారు. నేటి సమాజంలో డబ్బుతో కొనలేనిది విద్య ఒక్కటే అని వారు సూచించారు. కాబట్టి



చిన్నారులందరని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామంలోని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,ఉప సర్పంచ్ ఆంజనేయులు,ప్రాథమిక పాఠశాల పధానోపాధ్యాయులు భాస్కర్, పావని ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కృష్ణ మోహన్,పద్మనాభ చారి,వార్డు సభ్యులు దొరుబాయి లాలమ్మ జంగయ్య,అంగన్వాడి ఉపాధ్యాయులు మాధు పద్మ,లక్ష్మీదేవి ఆయాలు తదితరులు ఉన్నారు.

## మున్సిపాలిటీలో పరిపాలన సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలి.!

- అదనపు కలెక్టర్ ను కోరిన చైర్మన్ కౌన్సిలర్లు

**ఇబ్రహీంపట్నం మే 14 ప్రజాజ్యోతి:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో పరిపాలన సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను చైర్మన్ కౌన్సిలర్లు కలిశారు. రంగారెడ్డి జిల్లాలోని, ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధికారులపై, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వేదింపులు ఆపాలని, అక్రమ కేసులను నిరోదించాలని, మున్సిపల్ పాలనా వ్యవహారాలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయికి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి,ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డితో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైస్ ఛైర్ పర్సన్ ముత్యాల శ్యామల , కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## "ఓటు హక్కు పరిరక్షణలో ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండాలి"



**కుత్బుల్లాపూర్ మే 14(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గండిమైసమ్మ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆధ్వర్యంలో దుండిగల్ మున్సిపాలిటీకి చెందిన నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐఆర్ (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఓటరు వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అర్హులైన వారి పేర్లు ఓటరు జాబితాలో కొనసాగేందుకు కృషి చేయాలని సూచించారు. బూత్ స్థాయిలో అధికారులు, బీఎల్ఓలతో సమన్వయం కొనసాగిస్తూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రజలను ప్రత్యక్షంగా కలిసి అవసరమైన సమాచారం అందించడం, ఓటర్లకు అవగాహన కల్పించడం, అవసరమైన పత్రాల విషయంలో సహాయం చేయడం వంటి అంశాల్లో కార్యకర్తలు చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటు విలువైనదని, పార్టీ బలోపేతానికి కార్యకర్తల కృషి ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అలాగే పార్టీ ఆన్లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని పేర్కొన్నారు. గ్రామాలు, కాలనీలు, బస్తీల వారీగా ప్రజలను కలిసి పార్టీ సభ్యత్వం నమోదు చేయించడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. యువత, మహిళలు, కొత్తగా పార్టీలో చేరే వారికి సభ్యత్వ నమోదు ప్రక్రియను సులభంగా వివరించి, ఎక్కువ సంఖ్యలో సభ్యులను చేర్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొంటూ పార్టీ దిశానిర్దేశం మేరకు క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల్లో ఉండి పార్టీ సిద్ధాంతాలను బలంగా తీసుకెళ్లాలని, కార్యకర్తల సమిష్టి కృషితో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు మరియు నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా. పిడమర్తి రవి జన్మదిన వేడుకలు

**– వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ -- అన్నప్రసాదంతో సేవా కార్యక్రమాలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు**



**కూకట్ పల్లి, మే 14 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఉద్యమ రథసారథి, రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా. పిడమర్తి రవన్న జన్మదినాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణీతో పాటు అన్నప్రసాద కార్యక్రమాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. వృద్ధులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. డా. పిడమర్తి రవన్న తెలంగాణ ఉద్యమంలో చేసిన సేవలు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయమని నాయకులు కొనియాడారు. సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతే ఆయన ఆశయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, మల్లేష్, విఠల్, పోశాల రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాలను విజయవంతం చేశారు. “సేవే మహత్తరమైన జన్మదిన వేడుక”డా. పిడమర్తి రవన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు కట్టుబడి ఉంటామని నిర్వాహకులు తెలిపారు.

## ఈ ప్రజా ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమ కార్యక్రమాలకు అభివృద్ధికి తోడుగా ఉంటుంది

**– సీఎం రేవంత్ రెడ్డి ధర్మాన్ని కాపాడడంలో, బ్రాహ్మణుల సమాజ అభ్యున్నతికి ఎల్లపుడు కృషి చేస్తారు**

**– పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




**కూకట్ పల్లి, మే 14 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఐటీ, ఈ పరిశ్రమలు ఉ వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ గా బసవరాజ శ్రీనివాస్, వైస్ చైర్మన్ గా పొన్నాడ సుబ్రమణ్య ప్రసాద్ గార్ల పదవి బాధ్యతల స్వీకార మహోత్సవం వసంత్ విహార్ ఫంక్షన్ హాల్, నాగోలు లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు, స్టేట్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి తో హాజరై వారికి శాలువాలతో సత్కారించి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. అనంతరం బ్రాహ్మణ సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాజంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా సమన్వయంతో పనిచేయాలని సత్యం శ్రీరంగం అన్నారు. శ్రీధర్ బాబు నాయకత్వంలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు సహకరించి ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులను తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలని కోరారు. బ్రాహ్మణుల సంక్షేమం కోసం మరింత సమర్థవంతంగా పనిచేసి సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బ్రాహ్మణ సంఘాలు, ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

**– అర్హులందరికీ గూడు కల్పిస్తాం**

**– ఎమ్మెల్యే కాలె యాదయ్య**





**చేవెళ్ల, మే 14 (ప్రజా జ్యోతి):** పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చే వరకు కృషి కొనసాగిస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో ఎల్లకొండ లక్ష్మి, కిష్టయ్య దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలు సొంతింటిలో ఆనందంగా జీవించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన పేదలకు గృహాలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని తెలిపారు. కొత్త ఇంట్లోకి అడుగుపెట్టిన కుటుంబానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ బ్యాగరి రాములు, నాయకులు మద్దెల జంగయ్య, మద్దెల చింటూ, వడ్ల శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## రూ 27 కోట్ల అభివృద్ధి పనులు కమీషనర్‌తో భేటీ

**ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్, మే 14, ప్రజా జ్యోతి :** రేవంత్ రెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్, బీరప్ప గడ్డ, రామాంతపూర్, హబ్సిగూడ, చిలకనగర్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లలో రూ. 27 కోట్లతో గ్రేవ్ యార్డ్ పనులు, స్ట్రోమ్ వాటర్ డ్రైన్లు సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పనులకు నిధులు మంజూరు చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మల్కాజ్‌గిరి కార్పొరేషన్ కమీషనర్ వినయ్ కృష్ణ రెడ్డిని కలిశారు.ముఖ్యమంత్రి మంత్రి శ్రీధర్ బాబు చొరవతో నియోజక వర్గంలో మౌలిక వసతులు కల్పించి ప్రజల చిరకాల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా కృషి చేయాలని, వర్షాకాలం లోపు డ్రైనేజీ, రోడ్ల సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రఫీక్, ఉపేందర్ రెడ్డి, కంది శ్రవణ్ రెడ్డి, ఆకారపు అరుణ్ పటేల్, వల్లపు శ్రీకాంత్ యాదవ్, ఆగం రెడ్డి, రాజేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి గూడెంలో పురాతన శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం కూల్చివేత.!

**– దేవాలయం కూల్చివేతను ఖండించిన ఉక్కుల అశోక్.!**

**– ఆధ్యాత్మిక విశ్వాసాలను దెబ్బతీసే విభేదాలకు దారితీస్తాయి**

**– దేవాలయాన్ని పునర్నిందించాలని పట్టుబట్టిన గ్రామస్తులు**

**ఇబ్రహీంపట్నం మే 14 ప్రజాజ్యోతి:** గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను దెబ్బతీసే చర్యలు, సమాజంలో విభేదాలకు దారితీస్తాయని, ఈ కూల్చివేతను ఉక్కుల అశోక్ తీవ్రంగా ఖండించారు. రంగారెడ్డి జిల్లా, ఆదిభట్ల సర్కిల్ చింతపల్లిగూడెంలో జరిగిన ఘటనలో, గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను దెబ్బతీసే చర్యలు, సమాజంలో విభేదాలకు దారితీస్తాయని, వెంటనే చింతపల్లి గూడ, ప్రగతి వెంచర్ లోని చెన్నకేశవ ఆలయాన్ని పునర్నిర్మించాలని, దళిత చైతన్య వేదిక (ఐజఎ) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఉక్కుల అశోక్ డిమాండ్ చేశారు.

**చరిత్ర కలిగిన శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం....**

శంషాబాద్ జోనల్, ఆదిభట్ల సర్కిల్, 54 వ డివిజన్



పరిధిలోని, చింతపల్లి గూడ గ్రామంలోని ప్రగతి వెంచర్‌లో ఉన్న సుమారు 100 సంవత్సరాల పురాతన శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం కూల్చివేత ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. గ్రామస్థులు ఈ ఆలయాన్ని అత్యంత పవిత్రమైన దేవస్థానంగా భావిస్తూ తరతరాలుగా పూజలు నిర్వహిస్తూ వచ్చారు. కోరిన కోరికలు తీర్చే ఆలయంగా ఈ దేవాలయానికి ప్రత్యేక గుర్తింపు ఉందని గ్రామ పెద్దలు తెలిపారు.

**ప్రైవేట్ వెంచర్ నిర్వాహకుల నిర్వాకం.?**

అయితే వెంచర్ అభివృద్ధి, వ్యాపార అవసరాల పేరుతో కొంతకాలం క్రితం రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆలయాన్ని కూల్చివేశారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామ ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, వెంటనే ఆలయాన్ని పునర్నిర్మించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**దేవాలయంలో పునర్నిర్మించాలి గ్రామస్తులు....**

ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ... “మా గ్రామ దైవాన్ని కూల్చివేయడం బాధాకరం. ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయాన్ని తిరిగి నిర్మించి భక్తుల విశ్వాసాన్ని కాపాడాలి” అని కోరారు.

**దేవాలయం కూల్చివేత ఘటనను ఉక్కుల అశోక్ తీవ్రంగా ఖండించారు....**

గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను దెబ్బతీసే చర్యలు సమాజంలో విభేదాలకు దారితీస్తాయని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఆలయ పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం







**– అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక వసతులు**

**– తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రానా**

**– సాతంరాయ్ లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రానా,రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి**

**రాజేంద్రనగర్, మే 14 (ప్రజా జ్యోతి):** ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రానా అన్నారు. తెలంగాణలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా విద్యా శాఖలో ఏడు రోజుల ప్రత్యేక విద్యా వారోత్సవాలలో భాగంగా గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సాతంరాయ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు అధ్యక్షతన ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట, పేరెంట్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీమతి యోగితా రానా, రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి పాల్గొన్నారు.

స్థానిక పాఠశాల విద్యార్థులతో బడిబాట ర్యాలీ కార్యక్రమం. అనంతరం ర్యాలీ. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను ప్రజలకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రాథమిక తరగతుల విద్యార్థుల కోసం ఏఐ ఆధారిత విద్యా, స్టెమ్ కార్యక్రమాలలో సామాన్య శాస్త్రం మరియు గణిత శాస్త్రం లో నైపుణ్యాభివృద్ధి ,ప్రతి పాఠశాలలో డిజిటల్ మౌళిక వసతులు ఏర్పాటు , విద్యార్థుల కోసం ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, వర్క్ బుక్,నోట్ బుక్ ల పంపిణీ తల్లి తండ్రులు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. సమగ్ర విద్యలో భాగంగా భవిత కేంద్రాలు, ప్రీ ప్రైమరీ తరగతుల విస్తరణ , బాలికల విద్యలో భాగంగ కేజీబీవీ లలో ఇంటర్ స్థాయికి అప్గ్రేడ్ చెయ్యడం జరిగిందని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం మధ్యాన భోజనం తో పాటు అల్పాహారం,గుడ్లు, రాగి మాల్ట్ మరియు వారంలో మూడు రోజులు పాలు అందజేయనున్నారు.

ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ ...ప్రభుత్వం అన్ని పాఠశాలలో ఆధునిక వసతులు కల్పిస్తుందని , నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో నిరంతరం ఉపాధ్యాయులకు కూడా శిక్షణా కార్యక్రమాలు చేపడుతూ ప్రభుత్వం విద్యను అందరికీ అందించాలని ఉద్దేశ్యంతో ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు ,జిల్లా అధికారులు వెంకటేష్,జయచందర్,స్థానిక కంప్లెస్ హెడ్ మాస్టర్ కిష్టారెడ్డి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, వెంకటయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఎలక్ట్రానిక్స్ ఫర్నిచర్ షాప్ లో అగ్నిప్రమాదం



అబ్దుల్లాపూర్ మెట్టు మే 14 (ప్రజాజ్యోతి) షార్ట్ సర్క్యూట్ కారణంగా హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొన్ని దుకాణాల్లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు. హయత్ నగర్ విజయవాడ జాతీయ రహదారి సన్రైజ్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న జయశ్రీ ఎలక్ట్రానిక్స్, లక్ష్మీ నరసింహ కార్ డే కార్స్, ఫర్నిచర్ దుకాణం, ప్రక్కనే ఉన్న మరికొన్ని దుకాణాల్లో గురువారం సాయంత్రం 5:30 గంటల సమయంలో భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న హయత్ నగర్ పోలీసులు, ఫైర్ స్టేషన్ సిబ్బంది అప్రమత్తమై ఘటనా స్థలానికి చేరుకునే మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్ని ప్రమాదంలో జయశ్రీ ఎలక్ట్రానిక్స్, ఫర్నిచర్ షాప్ కు నష్టం వాటిల్లగా, ఎలాంటి ప్రాణనష్టం చోటు చేసుకోకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించి నట్లు ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.

## ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధన

**– అత్తాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత**

**– విద్యా వారోత్సవాల్లో భాగంగా అత్తాపూర్ లో బడిబాట కార్యక్రమం**



**రాజేంద్రనగర్, మే 14 (ప్రజా జ్యోతి)** ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోని నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని అత్తాపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత పేర్కొన్నారు.



రాష్ట్రవ్యాప్తంగా నిర్వహి స్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా అత్తాపూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆధ్వర్యంలో గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ లో ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాఠశాల పరిసరాల్లో విద్యార్థుల ఇల్లల్లోకి వెళ్లి డోర్ తో డోర్ కరపత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల రూపకల్పనలతో పాటు అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు మా పాఠశాలలో ఉన్నారని అన్నారు. మీ పిల్లల భవిష్యత్తును పూర్తి బాధ్యత మేము తీసుకుంటామని, కాబట్టి మీ పిల్లలతో పాటు మీ పరిసరాల్లో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులను కూడా మా పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు రాజేందర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సాగర్, పాఠశాల ఉపాధ్యాయులు రజియా బేగం ,సాయి ప్రసాద్ రావు ,రంగారెడ్డి, సుజాత ,రోజా రాణి జ్యోతి హేమలత , పద్మావతి, సురేష్, కమలమ్మ,అనిత , కృష్ణవేణి,కవిత పాఠశాల ఏఏపీసీ చైర్మన్ వాణి తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మనసు చాటుకున్న రామన్నగారి రాఘవేందర్ గౌడ్



**మేడ్చల్, మే 14(ప్రజాజ్యోతి):** మేడ్చల్ డివిజన్ పరిధిలోని వెంకటరామిరెడ్డి కాలనీలో కడమంచి లక్ష్మణ్ రేణుక నివాసం ఉంటున్న గుడిసె ఇటీవల అగ్ని ప్రమాదానికి గురి కావడంతో విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ ఆ కుటుంబానికి గురువారం ఆర్థిక సాయం అందజేశారు. అగ్ని ప్రమాదంలో వారికి సంబంధించిన మొత్తం వస్తువులు మంటల్లో దగ్ధం కావడంతో వారు నిరాశ్రయులయ్యారు. దీంతో ఆర్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ రామన్నగారి రాఘవేందర్ గౌడ్ గొప్ప మనసుతో వారి పరిస్థితిని అర్థం చేసుకొని వారి కుటుంబానికి నిత్యవసర సరుకుల తోపాటు కొత్త గుడిసె ఏర్పాటు చేసుకోవడం కోసం తక్షణ ఆర్థిక సాయంగా రూ.10వేలను అందజేశారు. అలాగే ప్రభుత్వం తరపు నుండి రావలసిన నష్టపరిహారాన్ని కూడా వచ్చే విధంగా చూస్తానని హామీ ఇవ్వడంతో అగ్నిప్రమాదంలో గుడిసె దగ్ధమైన బాధితులు రామన్న గారి రాఘవేందర్ గౌడ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు

# ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలి







--- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోనల్ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమీక్ష సమావేశం

**రాజేంద్రనగర్, మే 14 (ప్రజా జ్యోతి)** ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన గురువారం జోనల్ కార్యాలయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా జిహెచ్ఎంసి, వాటర్ వర్క్, విద్యుత్ శాఖలకు సంబంధించిన పెండింగ్ పనులపైన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలను పరితగతిన పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశించారు. ముఖ్యంగా రానున్న వర్షాకాలంలో రోడ్లపై కాలనీలో నీరు నిలవకుండా చూడాలన్నారు. కాలనీలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించి అవసరమున్న ప్రాంతాలలో నూతన పనులకు అంచనాలు వేసి పంపాలన్నారు. త్రాగునీటి సమస్య లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు దృష్టి సారించి ఎక్కడైనా నీటి సమస్య ఉంటే జిహెచ్ఎంసి ద్వారా ట్యాంకర్ తో నీటిని అందించాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత అధికారులకు ఉంటుందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని బస్తీల్లో అధికారులు పర్యటించి ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, వాటర్ వర్క్, విద్యుత్ శాఖల ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ బండి భగీరథ ను వెంటనే అరెస్టు చేయాలి

- సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జాజాల రుద్రకుమార్
- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కాటేదాన్ లో నిరసన కార్యక్రమం

**రాజేంద్రనగర్, మే 14 (ప్రజా జ్యోతి)** మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ బండి భగీరథ ను వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జాజాల రుద్రకుమార్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గ కాటేదాన్ లో సిపిఎం రాజేంద్రనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బండి భగీరత్నం వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ..సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జాజాల రుద్ర కుమార్ మాట్లాడుతూ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ కేంద్రమంత్రి బిజెపి నాయకుడు బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గతంలో అనేక ఘటనలు జరిగిన సందర్భంగా పేదవాళ్లు బడుగు బలహీన వర్గాలకు చెందినటువంటి ప్రజలను ఎన్కౌంటర్లు చేసిన దాఖలాలు ఉన్నాయని, అరెస్టు చేసి జై లలోపెట్టిన పరిస్థితుల్లో ఉన్నాయని అన్నారు. ఇప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం మంత్రి అయినటువంటి కుమారుడు కాబట్టే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి క్రిమినల్ కేసు నమోదు చేసి జైల్లో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు వెంకటయ్య,పార్టీ సభ్యులు దీపక్, బిక్షపతి, రాజారెడ్డి, చంద్రయ్య, ప్రవీణ్,సచిన్, శశి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.




# గౌతమ్ నగర్ పైప్ లైన్ రోడ్డు లో గత 20 ఏళ్లుగా నివాసం ఉంటున్నారు

- నివాసితుల పేర్లు ఓటు హక్కు జాబితాలను తొలగించడం అన్యాయం
- 16 బూత్‌లను పునరుద్ధరించి, ప్రజలకు ఓటు హక్కు కల్పించాలి
- జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందించిన ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్

**కూకట్ పల్లి, మే 14 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్‌నగర్ పైప్‌లైన్ రోడ్డు ప్రాంతానికి సంబంధించిన 16 పోలింగ్ బూత్‌లు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ వెరిఫికేషన్‌లో భాగంగా 2002 సంవత్సరం ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకోవడం వల్ల తొలగింపునకు గురై, వేలాది మంది ఓటర్ల పేర్లు జాబితా నుండి గల్లంతైన విషయంపై గురువారం కీలక పరిణామం చోటుచేసుకుంది. 2002 ఓటరు జాబితాలో బూత్ నం. 351 నుండి 366 వరకు గల 16 బూత్‌లు లేకపోవడంతో ప్రస్తుతం గౌతమ్‌నగర్‌లో నివసిస్తున్న ప్రజలు ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఈ తీవ్ర సమస్యపై కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతే నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తో కలిసి కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే మాట్లాడుతూ "గౌతమ్‌నగర్ కాలనీ ఉద్భవించినప్పటి నుండి ఈ ప్రజలందరూ ఇక్కడే స్థిర నివాసం ఉంటున్నారు. గత 20 ఏళ్లుగా ఓటు హక్కు వినియోగించు కుంటున్న వీరి పేర్లు 2002 జాబితా పేరుతో తొలగించడం అన్యాయం. ఓటు హక్కు లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ 16 బూత్‌లను పునరుద్ధరించి, ప్రజలకు ఓటు హక్కు కల్పించాలి" అని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ సమస్యను ప్రాధాన్యతగా తీసుకొని నిబంధనల ప్రకారం వెంటనే పరిశీలించి సత్వరమే పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంచి బిక్షపతి అడ్వకేట్ మసూద్, సలావుద్దీన్, జహంగీర్ నషా ఖాన్, కైసర్, రెహ్మాన్, జావేద్, జాఫర్ దేవిడ్ సురేందర్ తదితర గౌతమ్‌నగర్‌వాసులు పాల్గొన్నారు.



# సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య

- కౌన్సిలర్లు సువర్ణ చందు, దూత మల్లేష్
- ఊరెళ్లలో 'బడిబాట' కార్యక్రమం
- ప్రతిభ విద్యార్థులకు నగదు అందజేసిన మాజీ ఎంపీపీ కర్నె శివ ప్రసాద్






**చేవెళ్ల మే 14(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యకు చిరునామాగా నిలుస్తున్నాయని, ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఫలితాలు సాధిస్తున్నాయని కౌన్సిలర్ సువర్ణ చందు, దూత మల్లేష్ అన్నారు. చేవెళ్ల మండలంలోని ఊరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 'బడిబాట' కార్యక్రమం, తల్లిదండ్రుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఈ సందర్భంగా సన్మానించారు. 551 మార్కులతో టాపర్‌గా నిలిచిన కరికె నవ్యశ్రీతో పాటు అరుబా (538), సమీరా (532), శ్రీతేజ (513), సంజన (504)లకు మాజీ ఎంపీపీ కర్నె శివప్రసాద్ నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సువర్ణ చందు, దూత మల్లేష్ మాజీ సర్పంచ్ జహంగీర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రామీణ విద్యార్థులు సైతం సర్కారు బడుల్లో చదివి ఉన్నత ఫలితాలు సాధిస్తున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు .ప్రధానోపాధ్యాయుడు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ.. కొత్త అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సర్కారు బడులను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే యాదగిరి, ఉపాధ్యాయులు కృష్ణ ప్రకాష్ రెడ్డి మహమ్మద్ అక్బర్ రాఘవేందర్ నర్మద ప్రసన్నలక్ష్మి వల్లి కుమారి ప్రవీణ్ వెంకటేష్ శేఖర్ సునీత,ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ బాలమణి, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి

ఎంఎంసీ కమిషనర్‌కు సాయిజెన్ వినతి



**ఉప్పల్, మే 14, ప్రజా జ్యోతి :** హబ్సిగూడ నుండి నాచారం వెళ్లే ప్రధాన రహదారిపై నుండి రాఘవేంద్ర నగర్ శ్రీ రాఘవేంద్ర నగర్ న్యూ రాఘవేంద్ర నగర్ అన్నపూర్ణ కాలనీ శాంతి గార్డెన్స్ ఇందిరానగర్ అలాగే రైతు బజార్ అలాగే జాన్సన్ గ్రామర్ స్కూల్ సెయింట్ పీటర్స్ స్కూల్ డెక్కన్ స్ప్రింగ్ స్కూల్ వారు ఇదివరకు రాఘవేంద్ర నగర్ కు వెళ్లే దారి తెరిచి ఉండటంవల్ల ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండెను కొంతకాలంగా ఆ రోడ్డును మూసి వేయడం జరిగింది దీనివల్ల వాహన దారులు 1.2 కిలోమీటర్లు ఈఎస్ఐ వరకు వెళ్లి యూటర్న్ తీసుకొని రావాల్సి వస్తున్నది.ఈ దూరం వెళ్లి యూటర్న్ తీసుకొని రాలేక చాలావరకు వాహనదారులు వాల్యూ మార్ట్ వద్ద నుండి రాంగ్ సైడ్ లో వారి వారి ఇళ్లకు చేరుకుంటున్నారు రాంగ్ సైడ్ లో వెళ్లే వారికి ప్రమాదాలు ట్రాఫిక్ చాలన్లు కూడా విపరీతంగా వేస్తున్నారని కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఇదివరకు తెరిచి ఉన్న రోడ్డును తిరిగి సిగ్నల్ ఏర్పాటు చేసి తెరవాలని అధిక శాతం సభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి ఎంఎంసీ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేసిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ సమస్యను విన్న కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి త్వరలోనే ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సాయిజెన్ శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారి విగ్రహానికి వెండి ముఖం ఏర్పాటు చేయాలి

1,11,111 ఏర్పాటుచేసిన దాత పునీష్ బిందు దంపతులు



**ఉప్పల్, మే 14, ప్రజా జ్యోతి :** కాలభైరవ స్వామి ఆలయంలో స్వామివారి విగ్రహానికి వెండి ముఖం ఏర్పాటు చేయడానికి బుధవారం సాయంత్రం దాతలు పునీష్ బిందు దంపతులు అక్షరాల లక్ష పదకుండు వేల ఒకవంద పదకొండు రూపాయలు (1,11,111/-)నగదు ఇవ్వడం జరిగింది వారికి వారి కుటుంబ సభ్యులకు స్వామి వారి అనుగ్రహం ఆశీర్వాదం ఉండాలని ఆలయ కమిటీ ఇన్చార్జి పూజల ప్రభాకర్ ధన్యవాదాలు తెలియజేశారు ఆలయ అర్చకులు (వెంకటరమణ) కన్నయ్య పంతులు శాలువాతో సన్మానం చేసి పోలీస్ బిందు దంపతులకు ఆశిస్సులు అందజేశారు రామకృష్ణ పంతులు ఆలయ భక్తులు తదితరులు పాల్గొన్నారు



## సర్కారు బడుల్లో చేరితేనే ఉజ్వల భవిష్యత్

- సర్పంచ్ పామేన రాములు
- తంగడపల్లి లో బడిబాట ర్యాలీ




**చేవెళ్ల మే 14(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలని తంగడపల్లి గ్రామ సర్పంచ్ పామేన రాములు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట' కార్యక్రమంలో భాగంగా గురువారం చేవెళ్ల మండలంలోని తంగడపల్లి గ్రామంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామ వీధుల్లో విద్యార్థులు "సర్కారు బడి -- అందరి బడి", "బడిలో చేరుదాం -- భవిష్యత్తును బాగు చేసుకుందాం" అంటూ నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య అందుబాటులో ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు మల్లేశం మాట్లాడుతూ.. ఇంటింటి సర్వే ద్వారా అడ్మిషన్లు పెంచేందుకు చర్యలు చేపడుతున్నామని, పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేష్, రామచందర్, అనసూయ, పాఠశాల చైర్మన్ గొల్లగూడెం లావణ్య, గ్రామస్తులు రాఘవేంద్ర, ప్రభు, కుమార్, నరసింహులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థులకు ఘన సన్మానం

- ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం శుభప్రదమైన విషయం
- ఉన్నత విద్యను అభ్యసిస్తూ విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలి
- రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్



**తలకొండపల్లి మే 14 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలోని 2026 సంవత్సర పదవ తరగతి విద్యార్థులు 10 ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా గురువారం గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ గారు విద్యార్థులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం శుభప్రదమైన విషయమని వారు తెలిపారు విద్యార్థులు ఇష్టపడి చదువుతూ మరిన్ని విజయాలు సాధించాలని,తల్లి దండ్రులకు, గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు.విద్య ద్వారా పేదరిక నిర్మూలన సాద్యం అవుతుదన్నారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,ప్రాథమిక పాఠశాల పధానోపాధ్యాయులు భాస్కర్, పావని ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి,మహిపాల్ రెడ్డి,కృష్ణ మోహన్,పద్మనాభ చారి, అంగన్వాడి ఉపాధ్యాయురాలు పద్మ,లక్ష్మీదేవి, ఆయాలు తదితరులు ఉన్నారు.

# అక్రమంగా గోవులను తరలిస్తే చర్యలు తప్పవు

**అక్రమ గో రవాణా జరిగితే పోలీసులకు సమాచారం అందించాలి**

**గో వధ్ చేయవద్దు**

**బక్రీద్ సందర్భంగా మత పెద్దలతో కొత్తూరు సీఐ నర్సయ్య పీస్ కమిటీ సమావేశం**





**కొత్తూర్ మే 14 (ప్రజా జ్యోతి):** గోవులను అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని కొత్తూరు సిఐ నర్సయ్య చెప్పారు.ఈనెల 27న బక్రీద్ పండగ సందర్భంగా వివిధ మతాలకు చెందిన మత పెద్దలతో రెండు పీస్ కమిటీ సమావేశాలను వేరువేరుగా సిఐ నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ..అక్రమంగా తరలించే గోవులను పట్టుకునేందుకు చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని చెప్పారు. ఎవరైనా అక్రమంగా రవాణా చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని కానీ చట్టాన్ని చేతిలోకి తీసుకొని వారిపై దాడి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం ముస్లిం మత పెద్దలతో మాట్లాడుతూ..అక్రమ గో రవాణా గోవధ చేయవద్దని చెప్పారు.చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.పీస్ కమిటీ సమావేశంలో ఎమ్మార్వో ముంతాజ్ బేగం,భజరంగదళ్,విశ్వహిందూ పరిషత్,హిందూ వాహిని గోరక్షణ దళం,ముస్లిం మత పెద్దలు,ఖురేషి సిస్టం వారు,ఎస్సైలు సత్యశిల్లారెడ్డి, గోపాలకృష్ణ,సిబ్బంది, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు,ఈ పీస్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయ నిర్మాణానికి యువనేత తుమ్మల కిట్టు యాదవ్ రూ. 27,000 విరాళం



**కొత్తూర్ మే 14 (ప్రజా జ్యోతి):** నందిగామ మండలంలోని జంగోనిగూడ గ్రామంలో నిర్మిస్తున్న మైసమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి అంతిరెడ్డిగూడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువనేత తుమ్మల కిట్టు యాదవ్ రూ.27, 000/- విరాళం అందజేశారు. అమ్మవారి ఆశీస్సులు వారికి వారి కుటుంబ సభ్యులకు ఉండాలని అష్ట ఐశ్వర్యలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామస్తులు కోరుకున్నారు.

# హాకీక వేడుకల్లో ంపాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





**బోయిన్ పల్లి, మే 14.(ప్రజా జ్యోతి):** బోయిన్ పల్లి 262వ డివిజన్ ముస్లిం బస్తీ పరిధిలోని శ్రీ సాయి కాలనీలో నిర్వహించిన నజీర్ కుమారుని హాకీక ఫంక్షన్‌కు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గురువారం హాజరయ్యారు. సిటీలో లేకపోవడంతో కార్యక్రమం రోజున హాజరు కాలేకపోయిన ఎమ్మెల్యే, నజీర్ ఆహ్వానం మేరకు ప్రత్యేకంగా వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నజీర్ ఎమ్మెల్యేను పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనార్టీ అధ్యక్షులు గౌసుద్దీన్, మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్ రావు, సెక్రటరీ హరినాథ్, సీనియర్ నాయకులు సలీం, మల్లేష్ యాదవ్, బుర్రి యాదగిరి, బాలరాజ్, శ్రీనివాస్ రెడ్డి, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి జోన్‌లో జనగణన కార్యకలాపాలపై సమీక్ష సమావేశం



**శేరిలింగంపల్లి, మే 14 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ నారాయన్ అమిత్ ఐఏఎస్ గురువారం జోనల్ కాన్ఫరెన్స్ హాల్‌లో జనగణన కార్యకలాపాలపై అన్ని వార్డుల నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వార్డుల వారీగా జనగణన ఎన్యుమరేషన్ పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించారు.జనగణనలో ఖచ్చితమైన సమాచార సేకరణ,ప్రజల్లో సమర్థవంతమైన అవగాహన కల్పన మరియు జోన్ వ్యాప్తంగా నిర్ణీత గడువులోగా జనగణన కార్యకలాపాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటి వివరాలను పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, ప్రజలకు జనగణన ఆవశ్యకతపై విస్తృత ప్రచారం చేపట్టాలని జోనల్ కమిషనర్ సూచించారు.వార్డు నోడల్ అధికారులు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, జనగణన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. జనగణన అనేది దేశాభివృద్ధికి ,పథకాల రూపకల్పనకు కీలకమని, ప్రజలందరూ అధికారులకు సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఛైర్మన్ గా బసవరాజు శ్రీనివాస్ గారికి ఆర్థిక శుభాకాంక్షలు

**- డాక్టర్ఏ వి ఆర్ మూర్తి**



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** నాగోల్ లోని వసంత విహార్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన బసవరాజ్ శ్రీనివాస్ గారికి హార్దిక శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఏ వి ఆర్ మూర్తి మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమ సంఘానికి ఎంతో కృషి చేసి అభివృద్ధి పథంలో నడిపించాలని ఉన్నతమైన పదవులు ఆకాంక్షించాలని వారు ఈ సందర్భంగా అన్నారు అనంతరం వారిని శాలువాతో సత్కరించారు

# ప్రతిరోజు ఒక వార్డు కార్యక్రమంలో చందానగర్‌లో కమిషనర్ క్షేత్రస్థాయి తనిఖీ





**సైబరాబాద్,మే14 (ప్రజాజ్యోతి):** ప్రతిరోజు ఒక వార్డు కార్యక్రమంలో భాగంగా, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శేరిలింగంపల్లి జోన్ మియాపూర్ సర్కిల్ ? చందానగర్ వార్డులో క్షేత్రస్థాయి తనిఖీ నిర్వహించారు. చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో జరిగిన ఈ పర్యటనలో శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అరికపూడి గాంధీ,జోనల్ కమిషనర్, డెప్యూటీ కమిషనర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ స్థానిక నివాసితులు, పౌరులతో నేరుగా మాట్లాడి క్షేత్రస్థాయిలో ఇంజనీరింగ్,పారిశుధ్యం, పార్కులు, క్రీడా మౌలిక సదుపాయాలు, టౌన్ ప్లానింగ్ ప్రజారోగ్యానికి సంబంధించిన సమస్యలను సమీక్షించారు.

**పౌరులు లేవనెత్తిన అంశాలు:**

స్థానిక నివాసితులు వివిధ విభాగాలకు సంబంధించిన పలు సమస్యలను, మౌలిక సదుపాయాల అవసరాలను కమిషనర్ గారి దృష్టికి తీసుకువచ్చారు.ఇంజనీరింగ్ మౌలిక సదుపాయాలు..పీజేఆర్ స్టేడియంలో ప్రస్తుతం ఉన్న డ్రైనేజీ కాలువను పునర్నిర్మించాలని కోరారు.పీజేఆర్ స్టేడియంలోని బాడ్మింటన్ కోర్టు పైకప్పు లీకేజీ సమస్యను పరిష్కరించాలని విన్నవించారు.పీజేఆర్ స్టేడియం ఆనుకుని ఉన్న నివాస ప్రాంతాలలో నీటి నిల్వ మరియు డ్రైనేజీ సమస్యలపై ఫిర్యాదు చేశారు.

**టౌన్ ప్లానింగ్:**

హుడా కాలనీ ఫేజ్-11 లోని ఖాళీ స్థలాల ఆక్రమణలను తొలగించాలని కోరారు. జాతీయ రహదారి-65 నుండి పీజేఆర్ స్టేడియం లేన్ పొడవునా ఉన్న ఆక్రమణలను తొలగించాలని విన్నవించారు.బతుకమ్మ కుంట బహిరంగ భూమిని సంరక్షించాలని మరియు అనధికారిక నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.పార్కులు మరియు అర్బన్ బయోడైవర్సిటీ... కాలనీల్లోని పార్కులను ఆధునీకరించి, అభివృద్ధి చేయాలని కోరారు. పబ్లిక్ పార్కులలో మెరుగైన నిర్వహణతో పాటు అదనపు వసతులు కల్పించాలని సూచించారు.

పారిశుధ్యం,ప్రజారోగ్యం..ఇంటింటికీ చెత్త సేకరణ కోసం వచ్చే సాట్ వాహనాలు క్రమబద్ధంగా రావడం లేదని ఫిర్యాదు చేశారు.నివాస కాలనీలలో క్రమం తప్పకుండా రోడ్లను ఊడ్చాలని, పారిశుధ్య సేవలను మెరుగుపరచాలని కోరారు.పలు ప్రాంతాలలో దోమల నివారణకు ముమ్మరంగా ఫాగింగ్, నివారణ మందుల పిచికారీ చేపట్టాలని విన్నవించారు.. క్రీడలు ప్రజాసౌకర్యాలు...పీజేఆర్ స్టేడియంలోని ఇండోర్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్ వేళలను క్రీడాకారులకు అనుకూలంగా మార్చాలని కోరారు.అథ్లెటిక్స్ ప్రాక్టీస్ కోసం ఇసుక గుంతలు మరిన్ని టేబుల్ టెన్నిస్ టేబుళ్లతో కూడిన అదనపు క్రీడా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని కోరారు. అందుబాటులో ఉన్న క్రీడా ప్రాంగణాలను మెరుగ్గా ఉపయోగించుకుంటూ, వాటిని సరిగ్గా నిర్వహించాలని సూచించారు.రెవెన్యూ పౌర సమస్యలు..రెడ్ మార్క్ ఎంట్రీల కారణంగా ఎదురవుతున్న భూమి రిజిస్ట్రేషన్ ప్లాట్ల విక్రయాల సమస్యలను ప్రస్తావించారు.కొన్ని లేఅవుట్లలో భవన నిర్మాణ అనుమతులు మరియు బఫర్ జోన్ క్లియరెన్స్ సమస్యలను వివరించారు. కమిషనర్ ఆదేశాలు... కమిషనర్ డెప్యూటీ కమిషనర్ సంబంధిత విభాగాల అధికారులను ఆదేశిస్తూ.. పౌరులు లేవనెత్తిన సమస్యలన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో స్వీకరించి,విభాగాల మధ్య సమన్వయంతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.ముఖ్యంగా ఈ క్రింది అంశాలపై ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు..పారిశుధ్యం వ్యర్థాల సేకరణ వ్యవస్థను మెరుగుపరచడం.

క్షేత్రస్థాయి పర్యవేక్షణను మరింత బలోపేతం చేయడం.పెండింగ్‌లో ఉన్న పౌర పిర్యాదులను తక్షణమే పరిష్కరించడం.అదే వార్డులో తదుపరి పర్యటన జరిగేలోపు క్షేత్రస్థాయిలో మార్పు స్పష్టంగా కనిపించేలా చూడడం.ప్రతిరోజు ఒక వార్డు కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం పౌరుల నుండి సమస్యలను నేరుగా తెలుసుకోవడం, క్షేత్రస్థాయిలో సమన్వయ చర్యల ద్వారా వాటిని వేగంగా పరిష్కరించడమేనని కమిషనర్ పునరుద్ఘాటించారు.నేరుగా పౌరులతో మమేకమవ్వడం, క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేయడం సకాలంలో ఆచరణాత్మక పరిష్కారాలను అమలు చేయడం ద్వారా పౌర సేవలను మరింత బలోపేతం చేయడానికి కార్పొరేషన్ నిరంతరం కృషి చేస్తోంది అని అన్నారు.

# ఆలయాల భూముల కౌలుకై బహిరంగ వేలం పాట





**తలకొండపల్లి,మే14 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి,శ్రీ హనుమాన్ దేవాలయాల భూముల కౌలుకై గురువారం గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద ఎండోమెంట్ ఈవో స్నేహలత ఆధ్వర్యంలో గ్రామంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు.గ్రామంలోని సర్వే నెంబర్ 09,359,397,417,430/1, 430/2, 430/3,457,542,544 లలో గల మొత్తం విస్థిర్ణం 58.01లకు వేలంపాట నిర్వహించినట్లు ఈవో స్నేహలత పేర్కొన్నారు.దీనికి సంబంధించి 2026-28 గాను రెండేళ్ల కాలం పరిమితితో దేవాలయల భూములు కౌలు నిర్వహించినట్లు ఈవో తెలిపారు.వేలంపాటలో గ్రామ రైతులు పాల్గొని బాపనోని గడ్డ 10ఎకరాల26 గుంటలకు రూ.1లక్ష20 వేల రూపాయలు వేలం పాట పాడి గ్రామానికి చెందిన కటికల జంగయ్య దక్కించుకున్నారు.జక్కమొట్ల భాయి 7ఎకరాల23 గుంటల భూమిని రొయ్యల పెద్ద రమేష్ రూ.60 వేల రూపాయలు వేలంపాటలో పాడి దక్కించుకోవడం జరిగింది.అలాగే చెన్నమొట్ల బాయి 3ఎకరాల27 గంటలకు రొయ్యల రమేష్ రూ.21 వేల రూపాయలు వేలంపాట వాడి దక్కించుకున్నారు.అలాగే సూర్యరావు చెరువు కింద ఉన్న 30గుంటల భూమిని 3,500 జానయ్య దక్కించుకున్నారు.వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఉన్న 20ఎకరాల24 గంటల భూమిని 40వేలు కౌలు పాడి కటికల జంగయ్య దక్కించుకూన్నారు.కర్ణమొని చెలుక 9ఎకరాల25 గుంటలకు రూ.90వేల రూపాయలు పాట పాడి తిన్నాం తిరుపతిరెడ్డి దక్కించుకున్నారు.పూలమాన్యం 1ఎకరా11 గుంటలను గురక మల్లయ్య రూ.7,500 తీసుకోవడం జరిగింది. దోషోనిబాయి 6ఎకరాల16 గుంటలు భూమిని సప్పిడి శ్యామ్ రూ.60 వేల రూపాయలు పడి తీసుకోవడం జరిగింది.చెరుకుబాయి 25 ఎకరాల భూమిని రూ.1లక్ష 98 వేల రూపాయలు పాడి మాలదాసు దక్కించుకున్నారు. దేవాలయాల భూమి కౌలు వేలం పాటలో మొత్తం రూ.3లక్షల35 వేల రూపాయలు వచ్చినట్లు ఈవో స్నేహాలతో తెలిపారు.హనుమాన్ దేవాలయ కౌలు గతంలో రూ.1లక్ష 34వేలు వస్తే ప్రస్తుతం రూ.2, లక్షల64 వేల 500వందలు వచ్చినట్లు వారు పేర్కొన్నారు. అలాగే గతం కంటే రూ.70వేల రూపాయలు అధికంగా వచ్చినట్టు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,హనుమాన్ దేవాలయ ఛైర్మన్ మధు వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,హనుమాన్ దేవాలయ మాజీ ఛైర్మన్లు ముక్తాల నరసింహ గౌడ్,సప్పిడిజానయ్య,మాజీ సర్పంచ్ శ్రీనివాస చారి,మణేమ్మా యాదయ్య,నాయకులు కాకి కృష్ణ,కాకి లక్ష్మయ్య,వార్డు సభ్యులు కాకి రామచంద్రయ్య,కటికల మధుసూదన్ యాదవ్,నాయకులు చిల్కం శేఖర్, ఆంజనేయులు ,కటికల జంగిలి, రమేష్, తిరుపతిరెడ్డి,నిమ్మల జంగయ్య, శివకుమార్,శ్రీను ,సుధాకర్,ఆంజనేయులు,శ్రీశైలం ఆలయ సిబ్బంది ఆంజనేయులు,చెట్ల లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

# బండి భగీరథును అరెస్టు చేయాలి

**విచారణ పేరుతో జాప్యం చేస్తున్న ప్రభుత్వం**

**---సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు**



**రాజేంద్రనగర్, మే 14 (ప్రజా జ్యోతి)** బండి భగీరథును అరెస్టు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తండ్రి హోంమంత్రి కావడంతో అధికారాన్ని అడ్డం పెట్టుకొని భగీరథ చేసే నేరాలు అన్ని ఇన్ని కావు అని అన్నారు. గతంలో ఎన్నో దుర్ఘటనలో బండి భగీరథ నేరస్తుడని ఆనాటి నుండి భగీరథ ప్రవర్తనలో ఎలాంటి మార్పు లేదని ఆయన తెలిపారు. మైనర్ బాలికను ప్రేమ పేరుతో మోసగించి, అత్యాచార ప్రయత్నం చేయడం దుర్మార్గమని ఇలాంటి నిందితులను సమాజం క్షమించకూడదని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.కొడుకు చేసిన నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి తండ్రి బండి సంజయ్ తాను కేంద్ర మంత్రిని అని మరిచిపోయి వివిధ సభలలో ప్రశ్నించిన వాళ్లను బెదిరించే పద్ధతిలో మాట్లాడటం హేయమైన చర్య అని ఆయన అన్నారు.తండ్రిగా ఫెయిల్ అయిన బండి సంజయ్ కనీసం మంత్రిగా నైనా చట్టాలను ప్రజాస్వామ్యాన్ని గౌరవించి తన కొడుకు తప్పును అర్థం చేసుకొని పోలీసులకు పట్టించే బాధ్యత నుండి వైదొలిగి కొడుకును కాపాడడానికి తన మంత్రి పదవిని అడ్డం పెట్టుకొని రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నాడని ఆయన విమర్శించారు.బిజెపికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా బండి సంజయ్ ని మంత్రివర్గం నుండి తప్పించి పార్టీ పరువు కాపాడుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అభివృద్ధి లో ముందడుగు

**కాంగ్రెస్ యువ నాయకులు ఆకారం అరుణ్ పటేల్**





**ఉప్పల్, మే 14, ప్రజా జ్యోతి :** వెంకట్ రెడ్డి నగర్ కాలనీలో రోడ్డు అధ్వానంగా ఉండటంతో స్థానికులు పడుతున్న ఇబ్బందులను గమనించిన ఆకారపు అరుణ్ ఈ సమస్యను పరిష్కరించేందుకు చొరవ తీసుకున్నారు స్థానికుల సమస్యను ఆకారపు అరుణ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అరుణ్ ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో సంబంధిత అధికారులతో మాట్లాడారు. అధికారులపై ఒత్తిడి తెచ్చి, పనుల ఆవశ్యకతను వివరించి రోడ్డు పనులను మంజూరు చేయించారు గురువారం అధికారికంగా కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి గాంధీ హై స్కూల్ వరకు ఈ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ప్రజల కష్టాలను గుర్తించి, వెంటనే స్పందించి పనులు ప్రారంభించిన ఆకారపు అరుణ్ కు సహకరించిన అరుణ్ పరమేశ్వర్ రెడ్డి కి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ఇన్స్పెక్టర్ రమేష్ రాథోడ్ సీనియర్ కాలనీవాసులు శివ గౌడ్ గడ్డ నరసింహ పొట్టేలు పరమేష్ ధనరాజ్ ఒగ్గు దినేష్ భాను చోటా రాజేష్ ప్రసాద్ రజాక్ కాలనీ వాసులు పాల్గొన్నారు

## మేడిపల్లినక్కర్తలో ఘనంగా బడిబాట ర్యాలీ

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

సన్మానించిన సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్





**యాచారం, మే 14 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం మేడిపల్లి నక్కర్తలో సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా గ్రామంలో బడిబాట ర్యాలీ ఘనంగా నిర్వహించారు. అనంతరం 2026 ఏడాదికి గాను పదవ తరగతిలో టాపర్గా నిలిచిన విద్యార్థితోపాటు 500 మార్కులకు పైగా సాధించిన ఉత్తమ విద్యార్థుల్ని, విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించిన టీచర్లను సర్పంచ్ సన్మానించారు. ప్రతి ఏటా ఇదే తరహాలో ఉత్తమ విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని తద్వారా పాఠశాలకు తల్లిదండ్రులకు వన్నె తేవాలని సర్పంచ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి, సెక్రటరీ తిరుపతయ్య, పలువురు వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం, స్వచ్ఛంద సామాజిక కార్యకర్త ప్రొద్దుటూరు రవీందర్ గుప్తా పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు..

## మత్తు పదార్థాల నియంత్రణలో కెమిస్ట్‌ల పాత్ర కీలకం: అసిస్టెంట్ డైరెక్టర్ బిందు




**శేరిలింగంపల్లి, మే 14 (ప్రజాజ్యోతి):** మత్తు రహిత తెలంగాణ లక్ష్య సాధనలో కెమిస్ట్‌లు కీలక పాత్ర పోషించాలని డీసీఏ అసిస్టెంట్ డైరెక్టర్ బిందు పేర్కొన్నారు. నాగోల్ కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు నాగోల్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఔషధాల విక్రయంలో పాటించాల్సిన నిబంధనలు, మత్తు పదార్థాల నియంత్రణలో ఫార్మసీ నిర్వాహకుల బాధ్యతలు, ప్రభుత్వం అమలు చేస్తున్న కఠిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ సరిత, మేడ్చల్ కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్ శర్మ, ప్రధాన కార్యదర్శి తిరుమల్ రెడ్డి, కోశాధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ బిందు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మత్తు రహిత తెలంగాణ లక్ష్యంతో డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటంలో మెడికల్ షాపుల నిర్వాహకుల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మందుల విక్రయం జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రిస్క్రిప్షన్ తప్పనిసరి అయిన మందులను వైద్యుల సూచన లేకుండా విక్రయించరాదని స్పష్టం చేశారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ సరిత మాట్లాడుతూ ఔషధాల నిల్వ, విక్రయ విధానాల్లో పూర్తి పారదర్శకత ఉండాలని సూచించారు. అనుమానాస్పద లావాదేవీలు గమనించిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు. సమాజంలో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు ఫార్మసీ నిర్వాహకులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని తెలిపారు. మేడ్చల్ కెమిస్ట్ & డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేస్తున్న మార్గదర్శకాలపై ప్రతి కెమిస్ట్‌కు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు మత్తు పదార్థాల నియంత్రణలో కూడా కెమిస్ట్‌లు ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగోల్ ,మారుతి నగర్,నర్సిరెడ్డి,వెంకటేష్ ,శరత్, వేణుగోపాల్ ,స్వామి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన, సాంకేతిక విద్య'

సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్





**కొత్తూర్ మే 14 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన, సాంకేతిక విద్య లభిస్తుందని సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్నారు. గురువారం నందిగామ మండలంలోని సిడి తండాలో ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో సర్పంచ్ గబ్రు చౌహాన్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్య ద్వారానే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ నెల 11 నుండి 17 వరకు విద్యా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఫ్లెక్సీ, కరపత్రాలతో బడిబాటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఆయన " పాఠశాల విద్యాభివృద్ధి, రానున్న విద్యా సంవత్సరంలో పిల్లల నమోదు పెంచడానికి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నందిగామ మండల ఎస్టీ సేల్ అధ్యక్షుడు, సింగిల్ విండర్ డైరెక్టర్ రూప్సింగ్ నాయక్,వార్డ్ సభ్యులు శ్రీను నాయక్,బుజ్జి శంకర్ నాయక్, శాంతి శ్రీను నాయక్,నాగేష్ నాయక్,పత్తి శ్రీను నాయక్, నాయకులు గోవింద్ నాయక్, వాటర్ మ్యాన్ దీప్లా నాయక్, ఉపాధ్యాయుల ప్రియాంక, అప్పన్న బాబు,విద్యార్థుల, తల్లిదండ్రులు,తాండ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పార్కుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత వి జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,మే 14 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి,మంత్రులు ప్రజల ఆరోగ్యం,పర్యావరణ పరిరక్షణ,నగరాల సౌందర్యవృద్ధిని దృష్టిలో పెట్టుకుని పార్కుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో సీఎంసీ,కాలనీ అసోసియేషన్ సహకారంతో నూతనంగా నిర్మించి ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్,వాకింగ్ ట్రాక్,చిన్నారుల కోసం పార్క్ ను శేరిలింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు అరెకపూడి గాంధీ, నియోజకవర్గం నాయకులు,స్థానిక ప్రజలతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరిత తెలంగాణ లక్ష్య సాధనలో ఈ చర్యలు రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపిస్తున్నాయని,ఆధునిక వసతులతో కూడిన పార్కులు ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించడమే కాకుండా పిల్లలు, యువత, వృద్ధులకు విశ్రాంతి వినోద కేంద్రాలుగా మారుతున్నాయని అన్నారు. పార్కుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పరిశుభ్రమైన, హరిత వాతావరణాన్ని అందించేందుకు కట్టుబడి ఉందని, పట్టణాలు, గ్రామాల్లో ఆధునిక సదుపాయాలతో పార్కులను అభివృద్ధి చేస్తూ,వాకింగ్ ట్రాక్‌లు,పిల్లల ఆట స్థలాలు,ఓపెన్ జిమ్‌లు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేస్తోందని,పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యం,జీవన నాణ్యత మెరుగుపడేలా ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు హరిత తెలంగాణ సాధనకు దోహదపడుతున్నాయని అన్నారు..

ఈ కార్యక్రమంలో నాయకులు బల్లింగ్ యాదగిరి గౌడ్ ,కనకమామిడి నరేందర్ గౌడ్,బల్లింగ్ గౌతమ్ గౌడ్, శేఖర్ ముదిరాజ్,మన్నేపల్లి సాంబశివ రావు,సుబ్బ రావు,సంజు,పద్మ రావు,విజయ్ భాస్కర్ రెడ్డి, ఆల్విన్ కాలనీ అధ్యక్షులు విఘ్నేశ్వర్ రెడ్డి,రాజధర్మ రెడ్డి,మల్లేష్, నర్సిములు,లక్ష్మ రెడ్డి,పెద్ది రెడ్డి, సాంబశివ రెడ్డి,శ్రీనివాస్,వేణు గోపాల్ ,రవీంద్ర రెడ్డి,కిషన్ రావు,సుదర్శన్ రాజు,గోపాల్, సదానంద్ రెడ్డి,వెంకటేశ్వర రావు,శివ శంకర్ రెడ్డి,రమణ రెడ్డి,బాల్ రెడ్డి, వెంకట్ యాదవ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# వేసవి దుక్కిలు భూములకు బలం, రైతులకు లాభం

- మండల వ్యవసాయ అధికారి రవినాథ్

- నీటి యాజమాన్యంలో వేసవి దుక్కిల కీలకపాత్ర



యాచారం, మే 14 (ప్రజాజ్యోతి): వేసవి దుక్కి భూమికి బలం, రైతుకు లాభమని వేసవిలో భూమిని దున్నడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, చీడపీడల నివారణ, నీటి నిల్వ, పెట్టుబడి తగ్గుదల, దిగుబడి పెరుగుదల వంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయని మండల వ్యవసాయ అధికారి రవినాథ్ చెప్పారు. యాచారం రైతు వేదిక వద్ద ఆయన గురువారం మాట్లాడారు. నీటి యాజమాన్యంలో కూడా వేసవి దుక్కులు కీలక పాత్ర పోషిస్తాయని దుక్కి చేసిన భూమి గుల్ల బారడం వలన తొలి వర్షపు నీటిని భూమిలోకి ఇంకించుకుంటుందన్నారు. దీనివల్ల భూమిలో తేమ ఎక్కువకాలం నిల్వ ఉండి వర్షాభావ పరిస్థితుల్లో కూడా పంట నిలబడే అవకాశాలు పెరుగుతాయన్నారు.

ఆర్థికంగా ఈ పద్ధతి రైతులకు మేలు చేస్తుందన్నారు. కలుపు నివారణ, పురుగుమందుల ఖర్చులు తగ్గడం వల్ల రైతులకు ఖర్చు ఆదా అవుతుందన్నారు. అదనంగా దిగుబడి పెరగడం ద్వారా మరింత ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. వేసవి దుక్కులను కేవలం ఒక వ్యవసాయ పనిగా కాకుండా, భూమి ఆరోగ్యాన్ని కాపాడే దీర్ఘకాలిక పెట్టుబడిగా భావించాలని పేర్కొన్నారు. ఈ పద్ధతిని పాటించడం ద్వారా భూసారం పెరగడంతో పాటు సాగు ఖర్చు తగ్గి, లాభసాటి వ్యవసాయం సాధ్యమవుతుందన్నారు.

# ప్రభుత్వ బడుల బలోపేతమే లక్ష్యం

- కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింలు

- దామరగిద్దలో 'బడి బాట' కార్యక్రమం..

విద్యార్థులతో కౌన్సిలర్ ర్యాలీ



**చేవెళ్ల మే 14(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేసి ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని దామరగిద్ద 9వ వార్డు కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింలు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట' కార్యక్రమాన్ని గురువారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దామరగిద్ద వార్డులో ప్రధానోపాధ్యాయురాలు సంగీత ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమానికి కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింలు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి వార్డులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీలో విద్యార్థులు విద్య ప్రాముఖ్యతపై నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింలు మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా నాణ్యమైన విద్య అందిస్తున్నాయని తెలిపారు. ఇంగ్లీష్ మీడియం బోధన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, ఉచిత పాఠ్యపుస్తకాలు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఈ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు సంగీత మాట్లాడుతూ.. ఇంటింటి సర్వే ద్వారా అడ్మిషన్లు పెంచేందుకు చర్యలు చేపడుతున్నామని, పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వార్డు ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయాల భూముల కౌలుకై బహిరంగ వేలం పాట





**తలకొండపల్లి,మే14 (ప్రజాజ్యోతి)ద:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి,శ్రీ హనుమాన్ దేవాలయాల భూముల కౌలుకై గురువారం గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద ఎండోమెంట్ ఈవో స్నేహలత ఆధ్వర్యంలో గ్రామంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. గ్రామంలోని సర్వే నెంబర్ 09,359,397,417,430/1, 430/2, 430/3,457,542,544లలో గల మొత్తం విస్తీర్ణం 58.01లకు వేలంపాట నిర్వహించినట్లు ఈవో స్నేహలత పేర్కొన్నారు. దీనికి సంబంధించి 2026-28 గాను రెండేళ్ల కాలం పరిమితితో దేవాలయల భూములు కౌలు నిర్వహించినట్లు ఈవో తెలిపారు. వేలంపాటలో గ్రామ రైతులు పాల్గొని బాపనోని గడ్డ 10ఎకరాల26 గుంటలకు రూ. 1లక్ష20 వేల రూపాయలు వేలం పాట పాడి గ్రామానికి చెందిన కటికల జంగయ్య దక్కించుకున్నారు. జక్కమొట్ల భాయి 7ఎకరాల23 గుంటల భూమిని రొయ్యల పెద్ద రమేష్ రూ. 60 వేల రూపాయలు వేలంపాటలో పాడి దక్కించుకోవడం జరిగింది. అలాగే చెన్నమొట్ల బాయి 3ఎకరాల27 గుంటలకు రొయ్యల రమేష్ రూ. 21 వేల రూపాయలు వేలంపాట వాడి దక్కించుకున్నారు. అలాగే సూర్యరావు చెరువు కింద ఉన్న 30గుంటల భూమిని 3,500 జానయ్య దక్కించుకున్నారు. వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ఉన్న 20ఎకరాల24 గంటల భూమిని 40వేలు కౌలు పాడి కటికల జంగయ్య దక్కించుకూన్నారు. కర్ణమోని చెలుక 9ఎకరాల25 గుంటలకు రూ. 90వేల రూపాయలు పాట పాడి తిన్నాం తిరుపతిరెడ్డి దక్కించుకున్నారు. పూలమాన్యం 1ఎకరా11 గుంటలను గురక మల్లయ్య రూ. 7,500 తీసుకోవడం జరిగింది. దోషోనిబాయి 6ఎకరాల16 గుంటలు భూమిని సప్పిడి శ్యామ్ రూ. 60 వేల రూపాయలు పడి తీసుకోవడం జరిగింది. చెరుకుబాయి 25 ఎకరాల భూమిని రూ. 1లక్ష 98 వేల రూపాయలు పాడి మాలదాసు దక్కించుకున్నారు. దేవాలయాల భూమి కౌలు వేలం పాటలో మొత్తం రూ. 3లక్షల35 వేల రూపాయలు వచ్చినట్లు ఈవో స్నేహాలతో తెలిపారు. గతం కంటే రూ. 70వేల రూపాయలు అధికంగా వచ్చినట్టు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,హనుమాన్ దేవాలయ చైర్మన్ మధు వెంకట్ రెడ్డి,ఎండోమెంట్ సీనియర్ అసిస్టెంట్ కృష్ణ,రికార్డ్ అసిస్టెంట్ భాను,ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్లు ముక్తాల నరసింహ గౌడ్,సప్పిడిజానయ్య,మాజీ సర్పంచ్ శ్రీనివాస చారి,మణెమ్మా యాదయ్య,నాయకులు కాకి కృష్ణ,కాకి లక్ష్మయ్య,వార్డు సభ్యులు కాకి రామచంద్రయ్య,కటికల మధుసూదన్ యాదవ్,నాయకులు చిల్కం శేఖర్, ఆంజనేయులు, కటికల జంగిలి రమేష్, తిరుపతిరెడ్డి,, ఎండి సలీం, నిమ్మల జంగయ్య, శివకుమార్, శ్రీను,సుధాకర్, ఆంజనేయులు,శ్రీశైలం ఆలయ సిబ్బంది ఆంజనేయులు,చెట్ల లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

## బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కి జన్మదిన శుభాకాంక్షలు



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ

**కూకట్ పల్లి, మే14 (ప్రజా జ్యోతి) :** మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి జన్మదిన సందర్భంగా బీసీ రాష్ట్ర నాయకులు తెల్ల హరికృష్ణ ఆయనను శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం పటేల్స్ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుల రాజేందర్, రాకేష్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏదేమైనా ఫార్మా పనుల్ని అడ్డుకుంటాం

యాచారం, మే 14 (ప్రజాజ్యోతి):

కోర్ట్ ఆర్డర్ ఉన్నా ఫార్మా పనులు ఎలా చేపడతారని ఫార్మా బాధిత రైతులు అధికారులను ప్రశ్నించారు. గురువారం కురుమిద్దలో ఫార్మా పనుల్ని ఆర్డిఓ అనంతరెడ్డి, ఇతర రెవెన్యూ అధికారులు పరిశీలించారు. దీంతో విషయం తెలుసుకున్న ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు కవుల సరస్వతి ఇతర రైతులు అధికారుల్ని అడ్డుకున్నారు. ఆర్డిఓ, అధికారులు, పోలీసులతో రైతులు తీవ్ర వాగ్వాదానికి దిగారు. ఫార్మా పనులు చేపట్టడానికి అనుమతి ఉంటే ఆర్డర్ ప్రతులను తమకు చూయించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫార్మా కోసం సేకరించిన భూముల్లో అధికారులు బలవంతంగా పనులు చేపడుతున్నారని, ఇప్పటికే రైతులకు ప్లాట్ల పట్టా ధ్రువపత్రాలు ఇవ్వకుండానే పనులు ఎలా నిర్వహిస్తారని మండిపడ్డారు. ఏదేమైనా ఫార్మా పనుల్ని అడ్డుకుంటామని రైతులంతా తెగేసి చెప్పారు. వెంటనే కోర్ట్ ఆర్డర్ ఉన్న భూముల్లో పనులను నిలిపివేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఓ పక్క ఫార్మా రైతులకు భూసేకరణ విషయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడ్డగించారు. పనులు చేపట్టడానికి ఎల్ అండ్ టికి ఎలాంటి అనుమతులు లేవన్నారు. ఇప్పటికైనా ఫార్మాసిటీ రైతులకు ప్లాట్ల పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని రైతులు, ఉద్యమ సభ్యులు, నాయకులు అధికారులను కోరారు. ఏసిపి రాజు, తహసిల్దార్లు అయ్యప్ప, సీఐ సత్యనారాయణ, అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు ఫార్మా భూములు పరిశీలించిన వారిలో ఉన్నారు.

## జీఎంఆర్ ఏరో టెక్నిక్, బోయింగ్ డిఫెన్స్ ఇండియా మధ్య పీ-8ఐ ఫేజ్ 56 హెవీ మెయింటెనెన్స్ కోసం చారిత్రాత్మక ఒప్పందం

-మొదటిపేజీ తరువాయి

టెక్నిక్ అధ్యక్షుడు అశోక్ గోపీనాథ్ మాట్లాడుతూ, జీఎంఆర్ ఏరో టెక్నిక్కు ఇది ఒక కీలక మైలురాయి. ప్రయాణికుల విమానాలను ఫ్రైయిటర్ విమానాలుగా మార్పిడి చేయడం వంటి విజయవంతమైన భాగస్వామ్యాలతో ప్రారంభమైన బోయింగ్తో మా దీర్ఘకాలిక సంబంధాన్ని ఇది మరింత బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. ఫ్రంట్ లైన్ రక్షణ విమాన వేదికకు మద్దతు ఇస్తున్న మా తొలి ప్రధాన భాగస్వామ్యంగా ఇది నిలుస్తుందని అన్నారు. మా సాంకేతిక సామర్థ్యాలు మరియు అత్యున్నత నైపుణ్యం కలిగిన సిబ్బందిపై ఉన్న విశ్వాసాన్ని ఇది ప్రతిబింబిస్తోంది. ఈ ఒప్పందం భారతదేశాన్ని గ్లోబల్ డిఫెన్స్ ఎంఆర్ హబ్ తీర్చిదిద్దే మా దీర్ఘకాలిక దృష్టిని మరింత బలపరుస్తోంది. అలాగే, క్లిష్టమైన సైనిక విమాన నిర్వహణ పరిష్కారాల్లో జీఎంఆర్ ఏరో టెక్నిక్ ను విశ్వసనీయ భాగస్వామిగా నిలబెడుతుంది అని తెలిపారు.

బోయింగ్ డిఫెన్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నిఖిల్ జోషి మాట్లాడుతూ
బలమైన నిర్వహణ భాగస్వామ్యాల ద్వారా మా వినియోగదారుల మిషన్ సిద్ధతకు మద్దతు ఇవ్వడం బోయింగ్ కు అత్యంత ముఖ్యమైన అంశం-పీ .8ఐ విమానాల కోసం ఫేజ్ 56 హెవీ మెయింటెనెన్స్ చెక్స్ నిర్వహణలో జీఎంఆర్ ఏరో టెక్నిక్ తో మా భాగస్వామ్యం, భారతదేశ ఎంఆర్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చేయాలన్న మా నిబద్ధతను ప్రతిబింబిస్తోంది అని బోయింగ్ డిఫెన్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నిఖిల్ జోషి తెలిపారు.

దేశీయ ఏరోస్పేస్ మరియు రక్షణ సామర్థ్యాలను అభివృద్ధి చేయడంపై మా దీర్ఘకాలిక దృష్టిని ఈ భాగస్వామ్యం మరింత బలోపేతం చేస్తోంది. సేవలు, నిర్వహణ, తయారీ, పరిశోధన మరియు అభివృద్ధి. ప్రతిభా వికాసం వంటి రంగాల్లో భారతదేశంలో మా పెట్టుబడులను ఇది మరింత విస్తరిస్తోంది. జీఎంఆర్ ఏరో టెక్నిక్ వంటి పరిశ్రమ భాగస్వాములతో కలిసి పనిచేస్తూ, దేశంలోని ఎంఆర్డీ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ, భవిష్యత్తుకు స్వయం సమృద్ధి కలిగిన బలమైన ఎకోసిస్టమ్ను నిర్మించేందుకు మేము కట్టుబడి ఉన్నాం అని ఆయన పేర్కొన్నారు.

## డీజిల్ పెట్రోల్ వద్దు బ్యాటరీ సోలార్ ముద్దు

### గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీ హరి

**వరంగల్ :** వరంగల్ చౌరస్తాలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీ హరి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు ముఖ్య ఉద్దేశం పెట్రోల్ డీజిల్ గ్యాస్ వాటి మీద భారతీయులు ఎప్పుడుఆధారపడవద్దని ఇతర దేశాల మీద ఆధారపడవద్దని ఏ దేశంలో యుద్ధం జరిగిన ఆ యొక్క ఎఫెక్ట్ భారతదేశ మీద కూడా పడుతుందని దాని ద్వారా సమర్లు విజిల్ పెట్రోల్ గ్యాస్ లాంటి ప్రజలకు టైముకుఅందకపోవడం వాటిపై అతిగా అధికమైన రేట్లు పెట్టడం ఇది వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు కనుక ప్రతి ఒక్కరు సైకిల్ వినియోగం పెంచాలి పెట్రోల్ డీజిల్ ని ఆదా చేయాలి పాత వ్యవస్థలో సైకిల్ విధానం అనేది చాలా గొప్పది దానివల్ల ఆరోగ్యమే కాకుండా ఆర్థిక భారం తగ్గుతుంది ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ బ్యాటరీ సోలార్ బండ్లను వినియోగించుకోవాలని అలాగాకముఖ్యమంత్రులు మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మిగతా రాజకీయ నాయకులు వారి యొక్క సెక్యూరిటీ వాహనాలను తగ్గించుకోవాలని కోరారు వీరిని చూసి దేశ ప్రజలు స్ఫూర్తిగా తీసుకొని వారి బాటలు నడవాలని రాజనాల స్వేరి కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మూలపాక ప్రసాద్ మాగంటి శివ గంద్రకోట రామచందర్ తదితరులు పాల్గొన్నారు...

## 15 నుండి బాలసంస్కార్-2026 ప్రారంభం

### సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి

**హన్మకొండ :** శ్రీరామకృష్ణ సేవా మందిరం, కె ఎల్ ఎన్ రెడ్డి కాలనీ, హనుమకొండ యందు "బాలసంస్కార్-2026 వేసవి శిక్షణా శిబిరం" ఈ నెల 15 నుండి పది రోజులు ప్రతి రోజు ఉదయం 6 నుండి 11 గంటలవరకు నిర్వహిస్తున్నట్లు సేవా సమితి అధ్యక్షులుకటంగూరి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం నుండి జరుగనున్న "బాల సంస్కార్ 2026" కార్యక్రమంలో ఈ 10 రోజులపాటు ఉదయం గం. 5:40 ల నుండి గం 11:30ల వరకు తమ సమయాన్ని కెటాయించి, స్వచ్ఛంద వాలంటీర్ గా తమ సేవలు అందించాలన్న తపన, అభిలాష కలవారి కొరకు నిన్న (తేది:14.05.2026 శనివారం) సాయంత్రం 5 గంటలకు "వాలంటీర్ల శిక్షణ సమావేశము" మన సేవా మందిరంలో ఏర్పాటు చేయనైనది. అందులో వాలంటీర్లకు వారి బాధ్యతల పంపిణీ మరియు పాటించాల్సిన నియమనిబంధనల గురించి చర్చించి సరైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించు కోవడం జరిగింది. శిక్షణ సమావేశంలో పాల్గొన్న వాలంటీర్లు వేసవి శిబిరంలో పాల్గొనే అర్హత పొందడంతో పాటుగా తమ అమూల్య సేవలతో మూర్తిత్రయ ఆశీస్సులు పొంది 10 రోజుల బాలసంస్కార్-2026 వేసవి శిబిరాన్ని విజయవంతం చేయాలని కటంగూరి సత్యనారాయణ రెడ్డి కోరారు.

## నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పూర్తిగా కేంద్రం ప్రభుత్వం వైఫల్యం

### -ఓయూ ఐక్య విద్యార్థి సంఘాలు

నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పూర్తిగా కేంద్రం ప్రభుత్వం వైఫల్యం అని, నీట్ పేపర్ లికేజీ సంఘటన బాధ్యత వహిస్తూ కేంద్రం విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఓయూ ఐక్య విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ నీట్ పేపర్ లికేజీ సంఘటన బాధ్యత వహిస్తూ కేంద్రం విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నాపత్రం లీకై ఏకంగా పరీక్షనే రద్దు చేయాల్సిన దుస్థితి రావడం కేంద్ర ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు.పగలూ రాత్రి కష్టపడి చదివిన ఎంతోమంది విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడిందని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 లోనూ నీట్ ప్రశ్నాపత్రం లీకైన ఉదంతం నుంచి గుణపాఠం నేర్చుకోకపోవడం వల్లే మళ్లీ ఈ ఘటన పునరావృతమైందన్నారు. లీకేజీ వెనక ఎంత పెద్దవాళ్ల హస్తం ఉన్నా, వాళ్లందరినీ పట్టుకుని కఠినంగా శిక్షించాలన్నారు. వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని విజ్ఞప్తి చేశారు.

# కరీంనగర్ పీఎంజే జ్యువెలరీ కేసు

## ముగ్గురు నిందితుల అరెస్ట్







**కరీంనగర్ :** కరీంనగర్ లో సంచలనం సృష్టించిన పీఎంజే జ్యువెలరీ దోపిడి కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేసారు. నిందితుల నుంచి పిస్టల్స్, వెహికల్స్, భారీగా ఆభరణాలు సీజ్ చేసారు. దొంగలు నగలు దోచుకొని బైకులపై మహారాష్ట్ర నుంచి బెంగాల్కు పరారైయినట్లు గుర్తించారు. ఈ దోపిడీలో 161.4 తులాల బంగారు ఆభరణాలు, 112 క్యారెట్ల వజ్రాభరణాలు కలిపి మొత్తం రూ.82,02,000/- విలువైన ఆభరణాలు దోచుకున్నారు. ఈ ఘటనలో నలుగురు స్టాఫ్ గాయపడ్డారు. రఘునాథ్ కర్మాకర్ ఏ జగీరా సింగ్ను బుధవారం సాయంత్రం 4:00 గంటల సమయంలో వెలిచాల ఎక్స్ రోడ్ వద్ద అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు రవీష్ కుమార్ ఏ ప్రద్యుమన్ మరియు మెహతాబ్ ఖాన్లను బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకుని ట్రాన్సిట్ వారెంట్పై తీసుకువచ్చారు. బీహార్కు చెందిన ది గోల్డెన్ థీఫ్ సుబోద్ సింగ్ ఈ చోరీకి మాస్టర్ మైండ్గా గుర్తించారు పోలీసులు. చోరీలో ఐదుగురు దొంగలు పాల్గొన్నారు. ఇప్పటివరకు ముగ్గురు అరెస్ట్ అయ్యారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా చోరీలో 13 మంది పాల్గొన్నట్లు గుర్తించారు. గ్యాంగ్ లీడర్ సుబోద్ సింగ్, 10 మంది నిందితులు ఇంకా దొరకలేదు. ఈ ముఠా బీహార్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో జ్యువెలరీ షాపులు మరియు బ్యాంకులను లక్ష్యంగా చేసుకుని దోపిడీలు నిర్వహిస్తున్నట్లు తెలిసింది. సుభోద్ సింగ్ అనుచరుల సమాచారంతో రఘునాథ్ కర్మాకర్ మంచిర్యాలకు వెళ్లి రైలులో చంద్రపూర్ సమీపానికి చేరుకున్నాడు. అక్కడ ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు 02-05-2026 న గడ్‌చందూర్ పరిసరాల్లో ఆరు పిస్టల్స్ మరియు మ్యాగజైన్లు అందజేశారు. అనంతరం రఘునాథ్ కర్మాకర్ ఆయుధాలతో ధర్మపురికి తిరిగి వచ్చాడు. 03-05-2026న ఉదయం ఐదుగురు నిందితులు ధర్మపురిలో వారు ఉన్న లాడ్జ్ ఖాళీ చేసి రెండు బైక్‌ల పై బయలుదేరారు. బ్యాగులను కొండ ప్రాంతంలో దాచిపెట్టి, అక్కడే వారి బైక్ నంబర్ ప్లేట్లు మార్చి, వెలిచాల ఎక్స్ రోడ్ వద్దకి చేరుకొని అక్కడ టిఫిన్ చేసి, దోపిడీ ప్రణాళికను మరోసారి చర్చించారు. తరువాత ఉదయం 10:50 గంటలకు ఖఓఏ జ్యువెలరీ షాప్‌కు చేరుకున్నారు. ప్రణాళిక ప్రకారం రాధే ఏ అభయ్ కస్టమర్‌లా షాప్‌లోకి వెళ్లి పరిస్థితిని గమనించాడు. రాధే మెస్సేజ్ ఇచ్చిన తర్వాత మిగతా నిందితులు లోపలికి ప్రవేశించి సిబ్బందిని ఆయుధాలతో బెదిరించారు. నగలు దోచుకొనే సమయంలో స్టాఫ్ ప్రతిఘతించారు. దాంతో నిందితులు వారి వద్ద ఉన్న ఆయుదాలతో స్టాఫ్ పై కాల్పులు జరిపారు. నిందితులు షాప్ నుండి పారిపోతూ వారు షాపులో దోచుకున్న ఒక ఆభరణాల బ్యాగ్‌ను తీసుకుని పారిపోయారు. ఆందోళనలో మరో బ్యాగ్‌ను షాప్‌లోనే వదిలివేశారు. ముందుగా నిర్ణయించిన మార్గంలో ధర్మపురికి చేరుకున్నారు.సనోజ్, రాధే ఏ అభయ్, ప్రద్యుమన్ గోదావరి నది ఒడ్డున పల్సర్ బైక్‌ను వదిలి నడుచుకుంటూ నది దాటి మంచిర్యాల నుంచి రైలులో పరారయ్యారు.మరోవైపు రఘునాథ్ కర్మాకర్ ఏ జగీరా సింగ్ మరియు మిశ్రా ఆభరణాల బ్యాగ్‌తో అపాచీ బైక్‌పై గుండాల అడవి ప్రాంతానికి వెళ్లారు. అక్కడ తెలుపు రంగు క్రెటా కారులో వచ్చిన వ్యక్తులకు బ్యాగ్ మరియు బైక్ అప్పగించి సమీప రైల్వే స్టేషన్ ద్వారా బీహార్‌కు పారిపోయారు. సాంకేతిక నిఘా ఆధారంగా ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఇప్పటివరకు 13 మంది నిందితులను గుర్తించాయి.

## రూ. 2.58 లక్షల డ్రగ్స్ పట్టివేత..

### ఎం డి ఎం ఏ, ఓ జి కుష్, చెరస్ డ్రగ్స్ ను స్వాధీనం.

### కారుతోపాటు ఇద్దరి అరెస్ట్..



**కుత్బుల్లాపూర్ :** బడా బాబుల పిల్లల కు డ్రగ్స్ అమ్మకాలు జరిపి భారీగా సొమ్ము చేసుకుంటున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ ఎస్ టి ఎఫ్ బి టీం ఇద్దరు ఎస్ఐలు సిబ్బంది కలిసి అరెస్ట్ చేశారు. సూరారం కొంపెల్లి హై టెన్షన్ రోడ్ లో డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్నారని సమాచారం మేరకు ఎస్టిఎఫ్ బి టీం ఎస్సై బాలరాజు, సంధ్య లతో పాటు సిబ్బంది తనిఖీలు చేపట్టారు. పక్కా సమాచారం మేరకు ఇనోవా కారును గుర్తించి నిలిపి తనిఖీలు చేపట్టారు.

## పెట్రోల్ బంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ సి పి డాక్టర్ ఎం రమేష్



**శేరిలింగంపల్లి,మే 14 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి స్ట్రీట్ నెంబర్ 1 వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ శ రమేష్ మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు,తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు లతో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఓనర్ పాండురంగారెడ్డి,నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంక్షేమ సంఘం చైర్మన్ గా బసవరాజు శ్రీనివాస్ గారికి ఆర్థిక శుభాకాంక్షలు

### - డాక్టర్ ఏ వి ఆర్ మూర్తి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** నాగోల్ లోని వసంత విహార్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ నూతన పదవి బాధ్యతలు స్వీకరించిన బసవరాజ్ శ్రీనివాస్ గారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఏ వి ఆర్ మూర్తి మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమ సంఘానికి ఎంతో కృషి చేసి అభివృద్ధి పథంలో నడిపించాలని ఉన్నతమైన పదవులు ఆకాంక్షించాలని వారు ఈ సందర్భంగా అన్నారు అనంతరం వారిని శాలువాతో సత్కరించారు

## తుమ్మలది సుధీర్ఘ రాజకీయ ప్రస్థానం : శ్రీనివాస్ బాబు

### మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 40 ఏళ్లు

### తుమ్మల రాజకీయ ప్రస్థానానికి ప్రత్యేక శుభాకాంక్షలు



**కూకట్ పల్లి, మే 14 (ప్రజా జ్యోతి) :** నిరుపేదల కోసం, నిరు పేద రైతుల అభ్యున్నతికి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి నేటికీ 40 ఏళ్ల పూర్తి చేసుకోవడం హర్షనీయమని వసంత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు శ్రీనివాస్ బాబు అన్నారు. గురువారం ఆయన ఓ ప్రకటనలో ప్రకటనలో మాట్లాడుతూ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తన రాజకీయ ప్రస్థానం అంతా రైతుల అభ్యున్నతికి, నిరుపేదల సంక్షేమం కోసమే సాగుతుందన్నారు. తన కలల మానస పుత్రిక సీతారామ ప్రాజెక్టు కోసం మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అలుపెరుగని కృషి చేస్తున్నారన్నారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణంతో కొన్ని లక్షల ఏకరాల భూమి సస్యాశామలం అవుతుందని, రైతు ఆనందమే దేశానికి ఆయుష్షు అని నమ్మే నిజమైన ప్రజా నాయకుడు తుమ్మల నాగేశ్వర్ రావు అనడంలో సందేహం లేదన్నారు. తన రాజకీయ ప్రస్థానంలో నిరుపేదల ఆకలి తీర్చడం కోసం, రైతుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యం గా ఆయన ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణా రాజకీయాల్లో ఆయనది తనదైన ప్రత్యేక ముద్ర కనిపిస్తుందన్నారు. తుమ్మల నాగేశ్వర్ రావు సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో సవాళ్ళను ఎదుర్కొన్నారని, మరెన్నో పదవులకు వన్నె తెచ్చారన్నారు. కేవలం ఖమ్మం జిల్లాకే కాకుండా రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగిన తుమ్మల నాగేశ్వర్ రావు మంత్రిగా 40 ఏళ్ల మైలు ని చేరుకోవడం ఆయన నిస్వార్థ రాజకీయాలకు నిదర్శనమన్నారు.

## వి హనుమంత్ రావు నీ కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర బీసీ నాయకులు



**కూకట్ పల్లి, మే 14 (ప్రజా జ్యోతి) :** బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం మంత్రివర్గ హోదాతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమితులైన మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు ని డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, రాష్ట్ర బీసీ నాయకులు పోతుల రాజేందర్ పటేల్, రాకేష్ పటేల్. నరేందర్ రెడ్డి. ఈ సందర్భంగా తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ బీసీ సమాజానికి దశాబ్దాలుగా అండగా నిలిచిన హనుమంత రావు అనుభవం, పోరాటం ఈ కొత్త బాధ్యతలో బీసీల అభివృద్ధికి మరింత ఊతమివ్వాలని ఆకాంక్షిస్తున్నాం. ఆయన సేవలు, సలహాలు తెలంగాణ బీసీల ఆత్మగౌరవాన్ని, సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరుకుంటున్నాం.

## సైబర్ నేరాలకి సంబంధించి సౌత్ స్వరూప్ నగర్ నందు అవగాహనా సదస్సు




**ఉప్పల్, మే 14, ప్రజా జ్యోతి :** గురువారం సాయంత్రం సాయంత్రం 18:00 గంటలకు సౌత్ స్వరూప్ నగర్ లోని కమ్యూనిటీ హాల్ నందు సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు ఉప్పల్ ఇన్స్పెక్టర్ వై రామలింగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు సైబర్ నేరల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త లు స్పందించి చేయవసిన పనుల గురించి వివరించడం జరిగింది ఇట్టి కార్యక్రమం నందు ఎస్ ఐ చిరంజీవి ఇతర సిబ్బంది పాల్గొన్నారు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com